ప్రజలకు సేవ చేయడమే పోలీసు లక్ష్యం కావాలి

విశాఖ నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి

విశాలాంధ్ర-పీఎం పాలెం: పీ.ఎం.పాలెం పిఎస్ పరిధిలో ఆత్మహత్యా ప్రయత్నం..లో మహిళను కాపాడడం. ప్రేమోన్మాది దాడి కేసులో యువతని రక్షించిన ఎస్.ఐ.భాస్కర్ కు ప్రశంసా పత్రం. ఘన సన్మానం. మధురవాడ: మధురవాడ వైయస్సార్ కాలనీలో నాలుగవ అంతస్తు పై నుండి దూకేసుకు ప్రయత్నించిన మహిళ. కేసులో..సకాలంలో స్పందించి చాకచక్యంగా మహిళను కాపాడడం, మధురవాడలో పెను విషాదాన్ని నింపిన ప్రేమోన్మాది దాడి కేసులో యువతని రక్షించిన పీ.ఎం.పాలెం ఎస్.ఐ.భాస్కర్ కు గురువారం పోలీస్ కమిషనరేట్ ఆఫీసులో జరిగిన పోలీస్ ఉన్నత అధికారుల సమావేశంలో విశాఖ నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి ఎస్.ఐ.భాస్కర్ కు ప్రశంసాపత్రంతో పాటు ఘన సన్మానం నిర్వహించి,అభినందనలు తెలిపారు

పరిశ్రమలు నెలకొల్పే ఔత్సాహికులకు పూర్తి సహకారం

కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్

విశాలాంధ్ర-విశాఖ కలెక్టరేట్ : పరిశ్రమలు నెలకొల్పేందుకు ముందుకు వచ్చే పారిశ్రామిక ఔత్సాహికులకు అన్ని విధాలుగా పూర్తి సహకారం అందించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. ఇప్పటికే నడుస్తున్న పారిశ్రామిక కేంద్రాల్లో సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని, అక్కడ నుంచి వచ్చే వినతులపై వేగంగా స్పందించి చర్యలు చేపట్టాలని సూచించారు. గురువారం కలెక్టరేట్ మీటింగు హాలులో జరిగిన జిల్లా ఇండస్ట్రియల్ ఎగుమతి ప్రోత్సాహక కమిటీ (డీఐఈపీసీ) సమావేశంలో ఆయన పలు అంశాలపై చర్చించారు. పరిశ్రమలు నెలకొల్పేందుకు ముందుకు వచ్చే వారికి అధికారులు సంపూర్ణ సహకారం అందించాలని ఈ సందర్భంగా సూచించారు. 2025-26 వార్షిక ప్రణాళికను దృష్టిలో పెట్టుకొని ఔత్సాహికులు, అధికారులు సమన్వయంతో వ్యవహరించాలని, వీలైనన్ని పారిశ్రామిక యూనిట్లు నెలకొల్పాలని పేర్కొన్నారు. గత సమావేశంలో చర్చించిన అంశాలు, తీసుకున్న చర్యలపై కలెక్టర్ ఈ సందర్భంగా అధికారులను ఆరా తీశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నూతన పరిశ్రమల స్థాపనకు అనువైన మౌలిక సదుపాయాలను మెరుగుపరచడంతో పాటు నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించే లక్ష్యంతో అధికారులు పని చయాలని సూచించారు. వనరులను సద్వినియోగం చేసుకుంటూ పారిశ్రామికంగా అభివృద్ధి పథంలో నడిపేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. గాజువాక, ఆటోనగర్ వద్ద గల రోడ్ ఓవర్ బ్రిడ్జి(ఆర్.వో.బి.), పెదగంట్యాడ, అగనంపూడి, ఆటోనగర్లలో ఫ్లాట్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్, పీఎం విశ్వకర్మ యోజన పథకం తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించిన ఆయన పలు అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. నిర్మాణాలకు, పరిశ్రమల నిర్వహణకు అవసరమైన నీటి వనరులను సమకూర్చాలని, సొసైటీ భవనాల నిర్మాణానికి తగిన చర్యలు తీసుకోవాలని చెప్పారు. భూ సేకరణ, సింగిల్ విండో క్లియరెన్స్ అంశాల్లో వేగం పెంచాలని అధికారులను ఆదేశించారు. ఎంఎస్ఎంఈ సెక్టార్ల ఏర్పాటులో చురుగ్గా వ్యవహరించాలన్నారు. కోర్టు కేసులు, విజిలెన్స్ కేసుల విషయంలో సత్వరమే స్పందించి చర్యలు తీసుకోవాలన్నారు. ఆక్రమణల విషయంలో అప్రమత్తంగా ఉండాలని, నిర్ణీత సమయంలో చర్యలు తీసుకోవాలని చెప్పారు. సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ జీఎం వి. ఆదిశేషు, నాబార్డ్ డెవలప్మెంట్ మేనేజర్ బసంత్ కుమార్, పలు పరిశ్రమల నిర్వాహకులు, ఐలా ప్రతినిధులు, వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా ప్రారంభమైన తొలి విడత చందనం అరగదీత

విశాలాంధ్ర-సింహాచలం: ఉత్తరాంధ్ర , భరత ఖండం, విదేశాల భక్తుల ఆరాధ్య దైవం శ్రీ వరాహలక్ష్మీనృసింహ స్వామి ఆలయంలో తొలి విడత చందనం అరగదీత గురువారం వైభవంగా ప్రారంభమైంది. ఉదయం గం.6. 30 ని లకు తొలి శ్రీ చందన చెక్క కు అర్చకులు పాంచరాత్ర ఆగమ శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రధానార్చకులు గొడవర్తి శ్రీనివాసాచార్యులు, స్థానాచారులు రాజగోపాల్, ఇంచార్జ్ ఈఓ కె సుబ్బారావు, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, 98వ వార్డ్ కార్పొరేటర్ పి. వరాహ నరసింహం, పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గణబాబు, ఏ.ఈ.ఓ ఆనంద్ కుమార్ తొలి చందనాన్ని అరగదీశారు. అనంతరం ఇరవై మంది నాల్గవ తరగతి సిబ్బంది చందనం అరగదీత పనిలో నిమగ్నమయ్యారు. ఈ నెల 30 న వైశాఖ శుద్ధ తదియను పురస్కరించుకుని జరిగే చందనోత్సవం (నిజరూప దర్శనం) సందర్భంగా ఆ రోజు స్వామివారికి కేవలం శ్రీ వైష్ణవ స్వాములతో 1001 కళాశాలతో గంగాధర నుండి గంగను, పలు జాతుల ఫల రసాలతో, డ్రై ఫ్రూట్ లతో అభిషేకం చేయడం జరుగుతుంది. పిదప నాటి రాత్రి తొలి విడతగా సమర్పించే మూడు మణుగుల పచ్చి చందనాన్ని (120 కిలోలు) సిద్ధం చేసేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈవో కె. సుబ్బారావు ఆధ్వర్యంలో ఆలయ అధికారులు ఏర్పాట్లు చేశారు.

26న జీవీఎంసీ డిప్యూటీ మేయర్ పై అవిశ్వాస తీర్మానం సమావేశం

విశాలాంధ్ర బ్యూరో-విశాఖపట్నం : మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ పై ప్రతిపాదించిన అవిశ్వాస తీర్మానానికి సంబంధించి ఏప్రిల్ 26 న శనివారం ఉదయం 11 గంటలకు జీవీఎంసీ ప్రధాన కార్యాలయం కౌన్సిల్ సమావేశం మందిరంలో కార్పొరేషన్ సమావేశాన్ని నిర్వహించడం జరుగునని విశాఖ జిల్లా కలెక్టర్, జీవీఎంసీ ఇన్చార్జి కమిషనర్ ఎం. ఎన్. హరేంధిర ప్రసాద్ గురువారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జీవీఎంసీ డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ పై ప్రతిపాదించిన అవిశ్వాస తీర్మానంపై ఏప్రిల్ 26 న ఉదయం 11 గంటలకు జరుగబోవు జివిఎంసి కౌన్సిల్ సమావేశానికి హాజరవుతున్న ఎక్స్ అఫీషియో మెంబర్లు మరియు వార్డు మెంబర్లకు కౌన్సిల్ హాల్ ప్రాంగణంలోనికి ప్రవేశించిన పిదప వారి మొబైల్ ఫోన్ లను ఫ్లైట్ మోడ్ లో పెట్టుకోవలసినదిగా సూచించడమైనదని, ఎక్స్ అఫీషియో మెంబర్ మరియు వార్డ్ మెంబర్లకు మాత్రమే సమావేశ మందిరంలోనికి అనుమతి ఉంటుందని, ఇతరులను ఎవరినీ కూడా కౌన్సిల్ సమావేశం ప్రాంగణంలోనికి అనుమతించబడరని మరియు వార్డు మెంబర్లు తమ ఐడెంటిటీ కార్డుతో హాజరు కాగలరని, ఈ సమావేశానికి నియమించిన రో అధికారులకు, ఐడెంటిఫికేషన్ అధికారులకు సహకరించవలసిందిగా కోరడమైనదని కలెక్టర్ తెలిపారు.

రీ-సర్వే, రెవెన్యూ అంశాలపై సంపూర్ణ అవగాహన అవసరం : జేసీ మయూర్ అశోక్

విశాలాంధ్ర-విశాఖ కలెక్టరేట్ : రీ-సర్వే ప్రక్రియ, ఇతర రెవెన్యూ పరమైన అంశాలపై క్షేత్రస్థాయి సిబ్బంది సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని, అప్పుడే విధి నిర్వహణ సజావుగా సాగుతుం దని జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్ పేర్కొన్నారు. సర్వే & ల్యాండ్ విభాగం ఆధ్వర్యంలో కలెక్టరేట్ మీటింగు హాలులో గురువారం జరిగిన ఒక్కరోజు వర్క్ షాప్ లో ఆయన వివిధ రెవెన్యూ పరమైన అంశాలపై సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. రెవెన్యూ రికార్డుల నిర్వహణ, ప్రజా వినతుల పరిష్కారం, చర్యలు, రీ-సర్వే ప్రక్రియ నిర్వహణ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. సిబ్బంది అడిగిన పలు ప్రశ్నలకు బదులిస్తూ వారి సందేహాలను నివృత్తి చేశారు. ఎప్పటికప్పుడు చోటు చేసుకుంటున్న మార్పులు, చేర్పులపై అప్డేట్ అవుతూ ఉండాలని సూచించారు. భీమిలి ఆర్డీవో సంగీత్ మాథుర్, సర్వే విభాగం సహాయ సంచాలకులు సూర్యారావు, పలువురు తహశీల్దార్లు, డీటీలు, సర్వేయర్ ఇన్స్పెక్టర్లు, మండల, గ్రామ సర్వేయర్లు, వీఆర్వోలు పాల్గొన్నారు.

సిపిఐ ఎప్పుడూ ప్రజాపక్షం

మహాసభలు విజయవంతానికై గోడ పత్రికల ఆవిష్కరణ

విశాలాంధ్ర-పెదగంట్యాడ: విశాఖ నగరం లో మే 10 ,11 తేదీలలో సిపిఐ 25 వ మహా సభలు జరుగుతున్నాయని గాజువాక నియోజక వర్గ సీపీఐ కార్యదర్శి కసి రెడ్డి సత్యనారాయణ తెలిపారు . గురువారం పెద గంట్యాడ పోతి న సన్యాసిరావు భవన్ వద్ద సిపిఐ జిల్లా మహా సభ ల గోడ పత్రికలను ఆవిష్కరించారు . అనంతరం కసి రెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ భారత కమ్యూనిస్ట్ పార్టీ (సిపిఐ) ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరు సాగిస్తోందన్నారు. ఈ మహాసభల్లో విశాఖ ఉక్కు కర్మాగారం ప్రభుత్వ రంగం లోనే కొనసాగించాలని, అర్హులైన పేద లందరికీ ఇళ్ల స్థలాలు, పెన్షన్లు మంజూరు చేయాలని, కార్మిక వర్గానికి వ్యతి రేక మైన 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ తీర్మానాలు చేస్తామన్నారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు జి. ఆనంద్,కె.అచ్యుత రావు, పి.దుర్గారావు, అప్పారీ విష్ణుమూర్తి, కె. పోతయ, శివ, ఈశ్వర్ రావు, మహిళా సమాఖ్య నేతలు కె. వనజాక్షి, పిల్లా సూర్య పద్మ పాల్గొన్నారు.

ఉగ్రదాడిలో మరణించిన చంద్రమౌళి కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా అందజేత

విశాలాంధ్ర-విశాఖ కలెక్టరేట్: ఉగ్రదాడిలో మరణించిన చంద్రమౌళి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులకు రూ. 10 లక్షల చెక్కును అందజేసిన విశాఖ జిల్లా ఇన్ చార్జ్ మంత్రి డోలా బాల వీరాంజ నేయ స్వామి, ఎంపీ భరత్, ఎమ్మెల్యే వెలగ పూడి, వీఎంఆర్డీయే చైర్మన్ ప్రణవ్ గోపాల్, జిల్లా జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్. కశ్మీర్ పహల్గాం ఉగ్రదాడి దేశం మొత్తాన్ని విషాదంలో నింపిందని, ఈ దాడిలో ఎందరో అమాయకులు ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని మంత్రి డోలా ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబు నాయుడు స్వయంగా విశాఖ వచ్చి బాధిత కుటుంబానికి అండగా నిలబడ్డా రన్నారు. బాధిత కుటుంబాలకు యావత్ దేశం మొత్తం అండగా ఉందన్నారు.

మా బిడ్డను బతికించరూ..?

బ్లడ్ క్యాన్సర్ తో బతుకు పోరు సాగిస్తున్న ఐదేళ్ల చిన్నారి - దాతల సాయం కోరుతున్న తల్లిదండ్రులు

విశాలాంధ్ర-పెందుర్తి: అభం శుభం తెలియని ఐదేళ్ల చిన్నారి బ్లడ్ క్యాన్సర్ మహమ్మారి బారిన పడి బతుకు పోరాటం సాగిస్తుండగా, నిరుపేద లైన తల్లిదండ్రులు ఆమె ప్రాణాలను కాపాడటం కోసం నానా అవస్థలు పడుతున్నారు. దయగల దాతలు కనికరించి తమ బిడ్డ ప్రాణాలు కాపాడాలని ప్రాధేయ పడుతున్నారు. పెందుర్తి మండలం, వాలిమెరక జుత్తాడ గ్రామానికి చెందిన మువ్వల రమేష్ క్యాబ్ డ్రైవర్ గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. ఇతనికి మువ్వల లియా(05) అనే ఐదేళ్ల కుమార్తె ఉంది. ఈ చిన్నారి మూడు నెలల కిందట ఆడుకుంటూ కింద పడిపోగా, అప్పటినుంచి జ్వరం సోకి ఎప్పటికీ తగ్గడం లేదు. దీంతో ఈ చిన్నారికి వైద్య పరీక్షలు చేయించగా బ్లడ్ క్యాన్సర్ గా వైద్యులు నిర్ధారించారు. ప్రస్తుతం ఆమె విశాఖ కేజీహెచ్ క్యాన్సర్ వార్డులో చికిత్స పొందుతుండగా, మెరుగైన వైద్యంకోసం 15 లక్షలు వరకు ఖర్చవుతుందని వైద్యులు చెప్పారు. దీంతో ఏమి చేయాలో తెలీక నిరుపేదలైన లియా తల్లిదండ్రులు, తమ బిడ్డను రక్షించుకోవడానికి విశ్వ ప్రయత్నాలు సాగిస్తున్నారు. దాతలు, సేవా సంస్థలు మంచి హృదయంతో ముందుకొచ్చి తన కుమార్తె వైద్య సేవలు కోసం ఆర్థికంగా చేయూతనివ్వాలని లియా తండ్రి మువ్వల రమేష్ కోరుతున్నారు. మనసున్న మారాజులు ముందుకొచ్చి లియా ప్రాణాలను కాపాడుతారని ఆశిద్దాం. మంచి మనసుతో చిన్నారి లియాప్రాణాలు కాపాడేందుకు 7893769198 నెంబరులో సంప్రదించాలని ఆమె తండ్రి మువ్వల రమేష్ పత్రికాముఖంగా విజ్ఞప్తి చేశారు.

గీతంతో బార్క్ అవగాహన ఒప్పందం

విశాలాంధ్ర-మధురవాడ: సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు సాంకేతిక సహకారాన్ని అందించ డానికి కృషి చేస్తున్న బాబా అణుశక్తి పరిశోధన కేంద్రం (బార్క్) అకృతి కార్యక్రమాన్ని (అడ్వాన్స్డ్ నాలెడ్జి అండ్ రూరల్ అండ్ అర్బన్ టెక్నాలజి ఇంప్లిమెంటేషన్) విశాఖలో అమలు చేయడానికి వీలుగా గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం టెక్నాలజి ఎనేబిలింగ్ సెంటర్(జి-టెక్) తో గురువారం అవగాహన ఒప్పందం కుగుర్చుకుంది. గీతం వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎరోల్ డిసౌజా సమక్షంలో గీతం రిజిస్ట్రార్ డాక్టర్ డి.గుణశేఖరన్, డిఎఇ టెక్నాలజి ట్రాన్స్ఫర్ అండ్ కొలాబరేషన్ డివిజన్ అధిపతి డేనియల్ బాబు అవగాహన ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. కార్యక్రమంలో బార్క్ అకృతి కార్యక్రమ సైంటిఫిక్ ఆఫీసర్ శ్రీమతి భారతి ఎ.బలేరియా, జి-టెక్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ రాజా ఫణి పప్పు, గీతం విశిష్ట ప్రొఫెసర్లు జి.రవికుమార్, ప్రొఫెసర్ బి.వి.ఆర్.టాటా, భౌతిక శాస్త్ర విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎ.చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు. డిఎఇ టెక్నాలజి ట్రాన్స్ఫర్ అండ్ కొలాబరేషన్ డివిజన్ అధిపతి డేనియల్ బాబు మాట్లాడుతూ అణుశక్తి పరిశోధనలును సమాజ హితానికి ఉపయోగిం చడంలో భాగంగా బార్క్‌లో అకృతి కార్యక్రమం దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. పరిశ్రమలకు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించడం పారిశ్రామిక ప్రగతికి ఉపయోగపడాలన్నది తమ లక్ష్యం అన్నారు. విశాఖలో గీతం ద్వారా తమ సాంకేతిక పరిజ్ఞానాన్ని పరిశ్రమలకు అందించడంతో పాటు నూతన ఆవిష్కరణలపై కృషి చేస్తామన్నారు. పరిశ్రమల అవసరాలకు తగిన విధంగా జి-టెక్ ద్వారా కొత్త అధ్యయనాలను నిర్వహిస్తామన్నారు.

పది ఫలితాలలో శ్రీ భారతి విద్యా నికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-ఆనందపురం: మండలంలో శ్రీ భారతి విద్యా నికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు పదో తరగతిలో శత శాతం మార్కులు సాధించరని పాఠశాల డైరెక్టర్ దొంతల రామారావు తెలిపారు. పాఠశాల నుండి 9 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా అందరూ ఉత్తీర్ణులయ్యా రన్నారు .600 మార్కులకు గాను పల్లి వర్షిని 560 ,సియాద్రి సాయి సింధు 530, నరవ జస్వంత్ 515, బంటుపల్లి గాయిని 490,ఆకుల హర్షవర్ధన్ 4 65 ,కంది శైలు 445 గొలగాని హరేంద్ర 435 ,రౌతు పవన్ కుమార్ 416 బంటుబిల్లి లోకేష్ 324 మార్కులు సాధించారని డైరెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ రామారావు, ప్రిన్సిపల్ కృష్ణ ఉపాధ్యాయులు శంకర్ రాజబాబు, రాంబాబు, రామలక్ష్మి, పైడిరాజు, ఉమామహేశ్వరి, విద్యార్థులను మిఠాయిలు పంచిపెట్టి అభినందనలు తెలిపారు.

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవీఎంసీ ఉన్నత పాఠశాల అడ్మిషన్స్ డ్రైవ్

విశాలాంధ్ర-తగరపువలస : ఇటీవల విడుదలైన పదవ తరగతి పరీక్షా ఫలితాలలో మంచి మార్కులతో మంచి ఫలితాలు రావడంతో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవీఎంసీ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది, ప్రధానోపాధ్యాయుడు సహకారంతో అడ్మిషన్స్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 50 మంది విద్యార్థులు పాఠశాలలో చేరారని ప్రధానోపాధ్యాయుడు వై. స్వామి తెలియజేశారు. ఎటువంటి ప్రాథమిక పరిజ్ఞానం లేని విద్యార్థులకు తమ పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది చక్కగా బోధించి చక్కని ఫలితాలు తీసుకొచ్చారని సంతోషం వెలిబుచ్చారు.567, 565,544 ఇటువంటి మార్కులతో రికార్డులు తిరగరాసి మున్సిపల్ పాఠశాల విద్యార్థులు కూడా అద్భుతాలు సృష్టించగలరని పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది ప్రత్యక్షంగా నిరూపించారు. ఇంత చక్కని ఫలితాలు రావడానికి సహకరించిన పాఠశాల యాజమాన్య కమిటీకి, విద్యార్థుల తల్లిదండ్రులకు, పాఠశాల దాతలకు, స్థానికులకు, సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. చాలామంది తమకు అడ్మిషన్స్ కావాలని వస్తుండడంతో చాలా ఆనందంగా ఉందని పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ ఇప్పాక వరలక్ష్మి ఆనందం వ్యక్తపరిచారు. సంతపేట, కొండపేట, బంగ్లామెట్ట, తదితర ప్రాంతాల నుండి అడ్మిషన్స్ వస్తున్నాయని తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రత్యేక డ్రైవ్ నిర్వహించిన ఉపాధ్యాయ సిబ్బందిని, మండల విద్యాశాఖా ధికారులు1&2 ఎం.శివరాణి, అట్టాడ జయప్రద ప్రధానోపాధ్యాయుడు వై. స్వామి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది చిన్నమనాయుడు, జగదీష్, శ్రీనివాసరావు, రాధ, సత్యలక్ష్మి, మహాలక్ష్మి, బలరాం, అనసూయ, రెడ్డిపల్లి అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

విశాలాంధ్ర-తగరపువలస: 11కేవీ సంగీవలస ఫీడర్ పై మెంటెనెన్స్ వర్క్ మరియు చెట్లు కొమ్మలు తొలగింపు కారణంగా ఉదయం 09.00 గంటల నుండి మధ్యాహ్నం 15.00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడును. అనిట్స్ కాలేజ్, ఎన్ఆర్ఐ హాస్పిటల్, సంగీవలస దేవర వారి కల్లాలు, పూళ్ళపేట, సంగీవలస, ఎదధాసరిపేట, నమ్మివానిపేట, చిల్లపేటలి గల ప్రాంతాలకు కు విద్యుత్ సరఫరా లో అంతరాయము కలుగును.

నాణ్యమైన విద్యను అందించడం ద్వారానే మెరుగైన ఫలితాలు

ఆర్ జే డీ విజయ్ భాస్కర్

విశాలాంధ్ర-సింహాచలం: ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందిం చడం ద్వారానే మెరుగైన ఫలితాలు సాధించగలమని ఆ దిశగా ఉపాధ్యాయులు కృషి చేయాలని ఆర్జెడి విజయ్ భాస్కర్ అన్నారు. ఆర్జెడి కార్యాలయంలో అడివివరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి పదవతరగతి పరీక్షలలో 588, 574 మార్కులతో ప్రథమ, ద్వితీయ శ్రేణిలో నిలిచిన విష్ణు వర్ధన్, సాయి, కవిత తో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకుని మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించినందుకు అభినందించారు. క్రమశిక్షణ,కఠినమైన శ్రమతో ప్రతిఒక్కరు ఉన్నత శిఖరాలను అందుకోగలరని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో అనేక సంస్కరణలు చేపట్టి ప్రభుత్వ పాఠశాలలకు ఆదరణ పెంచే దిశగా ప్రస్తుత ప్రభుత్వం కృషిచేస్తోందని అన్నారు.కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఇమంది పైడిరాజు మరియు మ్యాథ్స్ ఉపాధ్యాయుడు సుభాష్ పాల్గొన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అడివివరం నుండి 588 ,574 మార్కులతో ప్రథమ, ద్వితీయ శ్రేణిలో పదవ తరగతి కి స్కూల్ టాపర్స్ గా నిలిచిన విష్ణు వర్ధన్ సాయి, కవిత ను ఆర్ జే డీ విజయభాస్కర్ అభినందించారు. ఈ సందర్భంగా హెచ్ ఎం పైడి రాజు పాల్గొన్నారు.

ముదాయికి ఏడాది జైలు శిక్ష

విశాలాంధ్ర-భీమిలి: 2018 లో నమోదు కాబడిన కేసులో ముద్దాయి అయిన చేపలుప్పాడ గ్రామానికి చెందిన కుర్మదాసు జగ్గయ్య కొడుకు కుర్మదాసు. అప్పలరాజు(35), మార్చి 4న భీమిలి కోర్టులో జడ్జిమెంట్ ఉండగా ఆ రోజు ముద్దాయి కోర్టు కు హాజరు కానందున భీమిలి కోర్టు వారు నాన్బెయిలబుల్ వారంటీ జారీ చేయగా గురువారం బీమిలి పోలీస్ వారు సదరు ముద్దాయి ని అరెస్ట్ చేసి కోర్టు లో హాజరుపర్చగా శ్రీ భీమిలి కోర్టు జడ్జి ముద్దాయి కి ఒక సంవత్సరం సాధారణ జైలు శిక్ష మరియు అతని భార్యకి 10000(పదివేల)రూపాయలు ఇవ్వాల్సిందిగా తీర్పు వెలువరించినారు.

ఘనంగా ఐకానికా సిటి ఆఫ్ గోల్డ్ శంకుస్థాపన..

బ్రోచర్ విడుదల చేసిన చిన జీయర్ స్వామి..

విశాలాంధ్ర-మధురవాడ : రుషికొండ ఐటి హిల్ నెంబర్ 3 వద్ద నిర్మించనున్న మెగా హౌసింగ్ ప్రాజెక్టు ఐకానికా సిటి ఆఫ్ గోల్డ్ కు త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన జీయర్ స్వామి గురువారం శంకుస్థాపన చేసి, బ్రోచర్ రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 97 ఎకరాల సువిశాలమైన ఈ ప్రాజెక్టు వినియోగదారుల అభిరుచికి తగ్గట్టు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎన్.సి.సి. సంస్థ అనుభవజ్ఞులైన ఐకానికా రియల్ ఎస్టేట్ కంపెనీతో కలిసి నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టడం ఆహ్వానించదగ్గ పరిణామమని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కొత్తగా రానున్న టీసీఎస్, గూగుల్ వంటి దిగ్గజ ఐటి కంపెనీలు, టూరిజం, ఫార్మా ప్రాజెక్టుల వల్ల విశాఖలో నిర్మాణ రంగం ఊపందుకుంటుందని చెప్పారు. మై హెూమ్స్ అధినేత జూపల్లి రామేశ్వరరావు మాట్లాడుతూ గోవాను మించిన సముద్ర అందాలున్న విశాఖ రియల్ ఎస్టేట్ గమ్య స్థానమవుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఐకానికా ప్రాజెక్ట్ చైర్మన్ కొట్టు మురళి మాట్లాడుతూ బెంగళూరు, హైదరాబాద్ లలో వేల సంఖ్యలో ఫ్లాట్లు, విల్లాలు నిర్మించామని వివరించారు. కార్యక్రమంలో ఐకానికా ప్రాజెక్ట్ ఎండీ కె.ఎల్. సంతోష్, అల్లూరి రంగరాజు, అల్లూరి సీతారామరాజు, వేణు, కార్పొరేటర్ లొడగల అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

ఉదయం ప్రెస్‌మీట్లు, సాయంత్రం స్టార్ హోటల్లో సెటిల్మెంట్లు...

పీతల మూర్తివి బ్లాక్ మెయిలింగ్ రాజకీయాలు..

నాపై పోటీకి నువ్వు రెడీనా.. నీకు సత్తా ఉందా..?

డిప్యూటీ మేయర్ జియ్యాని ఆరోపణ

విశాలాంధ్ర-గోపాలపట్నం : విశాఖ స్థానిక జీవీఎంసీ 22 వ వార్డును కార్పొరేటర్ పీతల మూర్తి గాలికి వదిలేసి ఉదయం పూట రూ.100 కోట్లు, రూ.1000 కోట్లు కుంభకోణాలు చేస్తున్నాడని అందరి మీద ప్రెస్‌మీట్లు పెడుతూ, సాయంత్రం వేళల్లో స్టార్ హోటల్లో సెటిల్మెంట్ చేసుకుంటున్నారని డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ ఆరోపించారు. బుధవారం ఉదయం నగరంలోని హెూటల్ మేఘాలయలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ పీతలమూర్తి త్వరలో ప్రధాని, రాష్ట్రపతిపై కూడా ఆరో పిస్తూ ప్రెస్ మీట్ లు పెడతారేమో అని ఎద్దేవా చేశారు. 2007లో తాను కార్పొరేటర్ గా 1000 ఓట్లతో గెలిచానని, తర్వాత వైసీపీలో మరలా కార్పొరేటర్ గా గెలిచి డిప్యూటీ మేయర్ అయినట్టు తెలిపారు. బికారిగా తిరుగుతుంటే మూర్తిని యూత్ కాంగ్రెస్ లో పెట్టించింది తానే అని, నీతి నిజాయితీ అంటాడని ఒకే వార్డ్ లో పోటీ చేద్దాం, ఎవరి వైపు ప్రజల ఓటు పడుతుందో చూద్దామా అని సవాల్ విసిరారు. ప్రభుత్వం భూములు అన్ని ఆక్రమణలు చేశానని ఆరోపించాడని, దానిమీద విచారణ చేయమని జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందించానన్నారు. జీవీఎంసీ మూడు మతాల శ్మశానం చెందిన స్థలం అభివృద్ధి చేశామని తెలిపారు. మహేష్ అనే వ్యక్తి దగ్గర 5 లక్షలు విలువ చేసే స్థలం రూ. రూ.50 లక్షలు తీసుకున్నానని ఆధారాలు లేకుండా మూర్తి మాట్లాడుతున్నారని చెప్పారు. ఆనందపురంలో వాటర్ ప్లాంట్ చెల్లి పేరు మీద పెట్టి అదే స్థలం మూర్తి కబ్జా చేశాడని ఆరోపించారు. స్పా మసాజ్, యోగ సెంటర్ లకి మంకి కాప్ వేసుకొని మూర్తి ఎందుకు వెళ్తున్నారో చెప్పాల న్నారు. వేల కోట్ల టిటిఆర్ ల గురించి మాట్లాడి హోటల్స్ లో లాలూచి కుదుర్చు కుంటా రని ఆరోపించారు. నా పాస్పోర్ట్ సీజ్ అని చెప్తున్నాడని, కొన్ని రోజుల క్రితమే అమెరికాకి వెళ్లి వచ్చానని, త్వరలో తానా సభలకు వెళ్తున్నానన్నారు. తాను 150 సార్లు ఢిల్లీ వెళ్లి వచ్చానని అబద్ధం మాటలు మాట్లాడుతున్నారన్నారు. ప్రభుత్వం మహిళా డాక్టర్ సాలరీ కార్డు జేబులో పెట్టుకొని జల్సాలు చేస్తున్నాడని, ప్రతి ప్రాంతంలో ఒక్కొక ఇంటిని మెయింటైన్ చేయడం లేదా అని ప్రశ్నించారు. ఎండాడలోని స్కై టవర్స్ బిల్డర్స్ ని భయభ్రాంతులకు గురిచేసి డబ్బులు దండుకోలేదా అని మూర్తిని అడిగారు. చెప్పులు లేకుండా డ్రైవర్ ఉద్యోగం కోసం తిరిగానని తనని అంటున్నాడని, మోడీ లాంటి మహా నాయకుడు చాయ్ అమ్ముకొని వచ్చారని, అందులో తప్పేముందన్నారు. తన వార్డులోనే ఓ మహిళ దగ్గర 90 తులాల బంగారం, 30 లక్షలు దోచున్నాడని కమీషనర్ కి కూడా ఫిర్యాదు అందిందని తెలిపారు. ఆనందపురం మండలం గిడిజాల గ్రామనికి చెందిన ప్రాంతం సర్వే నెం. 332/1 1.24 సెంట్లు, 332/2 లో సుమారు 7.03 సెంట్లు ప్రభుత్వ భూమిని ఆక్రమణ చేసాననే ఆరోపణలు నిరూపించాలని సవాల్ విసిరారు. తాను ప్రభుత్వ భూములను ఆక్రమించినట్లు రుజువు ఐతే, వాటిపై తగు విచారణ జరిపించి, ఆ భూములను స్వాధీనం చేసుకోవచ్చని తెలిపారు. వార్డులోని చిరు వ్యాపారులను సామాన్యులను నీడ లేకుండా చేస్తున్న పీతల మూర్తికి ప్రజలే తగిన బుద్ధి చెబుతారన్నారు. సమావేశంలో డిప్యూటీ మేయర్ కట్టమూరు సతీష్, వైసీపీ నాయకులు గోలగాని శ్రీనివాస్, బాణాల శ్రీనివాస్, ఒమ్మి చిన్నరావు, కోరుకొండ స్వాతి, శశికళ, మొల్లి అప్పారావు, మువ్వల సురేష్ పాల్గొన్నారు.

వైసిపి కార్పొరేటర్లను కూటమి నేతలు బెదిరించారు

వైసీపీ సీనియర్ నాయకుడు, ఎమ్మెల్సీ బొత్స



విశాలాంధ్ర-విశాఖ సిటీ: వైసిపి కార్పొరేటర్ల ఆర్థిక మూలాలపై దెబ్బ కొడతామని కూటమి నేతలు బెదిరిం చారని వైసిపి సీనియర్ నాయకుడు, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ అన్నారు. గురువారం వైసిపి కార్యాలయంలో వైసిపి కార్పొరేటర్‌తో ఆయన సమావేశమయ్యారు. ముందుగా పెహల్గాంలో తీవ్రవాదులు కాల్పుల్లోని మృతులకు సంతాపాన్ని తెలియజేశారు. ఘటనలో మన రాష్ట్రానికి చెందిన ఇద్దరు ఉండడం దురదృష్టకరమన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నేనెప్పుడూ ఇటువంటి రాజకీయాలను చూడలేదన్నారు. రాజకీయాల్లో ఇటువంటి సాంప్రదాయం మంచిది కాదన్నారు. వైఎస్ఆర్సిపి కార్పొరేటర్ల కోసం ప్రత్యేక విమానాలను ఏర్పాటు చేశారు. 11 నెలల మేయర్ పదవి కోసం అవిశ్వాస తీర్మానం పెట్టారని అసహనం వ్యక్తం చేశారు. ఈ 11 నెలల కాలంలో ఏం చేస్తారో ప్రజలకు చెబుదాం అని అన్నారు. ఎన్ని ప్రలోభాలు పెట్టిన మెజార్టీ కార్పొరేటర్లు వైఎస్ఆర్సిపి తోనే ఉన్నారని, వారందరినీ అభినందిస్తున్నానన్నారు. సమావేశంలో మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ, మాజీ మేయర్ హరి వెంకట్ కుమారి తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ అంతరాయం : ఏఈ అప్పలనాయుడు

విశాలాంధ్ర-ఆనందపురం: మండలంలోని పెద్ది పాలెం , బోని ఇండస్ట్రియల్ ఫీడర్ లైన్ మెయింటెనెన్స్ నిమిత్తం శుక్రవారం ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 02.00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడుతుందని విద్యుత్ శాఖ ఏఈ మండల అప్పలనాయుడు తెలిపారు. ఈ కారణంగా పెద్ది పాలెం,ఆనందపురం సుఖీభవ లేఅవుట్ పోడుగుపాలెం ఇండస్ట్రి యల్ ఏనుగులపాలెం. చందక, పోడుగుపాలెం, వెంకటాపురం, జగన్నాద్ పురం, గోట్టిపల్లి, కుసులవాడ తదితర ప్రాంతాలకు కు గృహ, వ్యవసాయ, పారిశ్రామికా వినియోగదారులు విద్యుత్ సరఫరా కు అంతరాయం కలుగుతుందని తెలిపారు.

చంద్రమౌళి భౌతిక కాయానికి డిప్యూటీ సీఎం నివాళులు



విశాలాంధ్ర బ్యూరో-విశాఖపట్నం: కాశ్మీర్ లో ఉగ్రవాదుల చేతుల్లో మృతి చెందిన విశాఖ వాసి చంద్రమౌళి భౌతిక గాయానికి గురువారం రాత్రి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సందర్శించారు. విశాఖ జిల్లా పరిషత్ కూడలి సమీపంలోని కనక దుర్గా ఆసుపత్రిలో భద్రపరిచిన విశ్రాంత బ్యాంకు ఉద్యోగి జె.ఎస్.చంద్ర మౌళి భౌతిక కాయాన్ని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి గురువారం రాత్రి సందర్శించి నివాళులర్పించారు. ఆయన వెంట జిల్లా ఇన్చార్జి మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జిల్లా కలెక్టర్, ఇతర అధికారులు ఉన్నారు.

నేవి అధికారులకు గీతం బిజినెస్ స్కూల్ శిక్షణ

విశాలాంధ్ర-మధురవాడ: సంస్థల ప్రగతికి ఉపయోగపడే విధంగా అధికారులలో నెగోషియేషన్ స్కిల్స్ పెంచడానికి భారత నౌకాదళంలో పనిచేసే పరిపాలన అధికారులకు గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ బిజినెస్ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు జరిగే మేనేజ్‌మెంట్ డవలప్‌మెంట్ శిక్షణ కార్యక్రమం గురువారం ప్రారంభమైంది. బిజినెస్ స్కూల్ డీన్ ప్రొఫెసర్ రాజా ఫణి పప్పు కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ పరిశ్రమలలో, ప్రభుత్వ రంగ సంస్థలలో పని చేస్తున్న అధికారులకు సమకాలీన అంశాలపై తాము శిక్షణ అందిస్తున్నామని తెలిపారు. ప్రస్తుత కార్పొరేట్ అవసరాలను, నూతన మేనేజ్‌మెంట్ అంశాలను, సాంకేతిక పరిజ్ఞానాన్ని స్వల్పకాలిక శిక్షణలో భాగంగా ఉద్యోగస్తులకు అవగాహన కలిగించడం తద్వారా వారి వృత్తి, ఉద్యోగ జీవితంలో సమర్థంగా పని చేసే విధంగా ప్రోత్సహించడం చేస్తున్నామన్నారు. గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ ద్వారా పారిశ్రామిక అవసరాలకు తగిన విధంగా మానవ వనరులను తీర్చిదిద్దడం జరుగుతోందన్నారు. కార్యక్రమ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఎమ్.ఎస్.వి. ప్రసాద్ మాట్లాడుతూ ఉద్యోగస్తులు సంస్థలకు ప్రాతినిధ్యం వహిస్తూ వివిధ అంశాలలో చర్చలలో పాల్గొనవలసి ఉంటుందని అలాగే వ్యాపార సంబంధమైన ఆర్థిక లావాదేవిలకు నైపుణ్యంతో చర్చించి సరైన నిర్ణయాలను తీసుకోవడం కీలకం అని వీటిని నెగోషియేషన్ స్కిల్స్‌గా పరిగనిస్తారని తెలిపారు. దీనికి సంబంధించిన నైపుణ్యాలపై నౌకాదళం అధికారులకు అవగాహన కలిగిస్తామన్నారు. న్యాయ పరమైన అంశాలు, ఒప్పంద సమయంలో తీసుకోవలసిన నిర్ణయాలు, సంస్థ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకోవడం తదితర అంశాలను తెలియజేస్తామన్నారు. కార్యక్రమంలో గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ ఫ్యాకల్టీ సభ్యులు డాక్టర్ టి.సౌదామిని, డాక్టర్ తపస్సు బంత, ప్రొఫెసర్ వై.వి.వి.వి.ఎస్.ఎన్. వరప్రసాద్, ప్రొఫెసర్ సత్య వెంకటరావు పాల్గొని నౌకాదళ అధికారులకు దిశానిర్దేశం చేసారు.

జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ప్రపంచ పుస్తక దినోత్సవం

విశాలాంధ్ర -పెదగంట్యాడ: "ప్రపంచ పుస్తక దినోత్సవం" సందర్భంగా జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో గాజువాక,శ్రీనగర్, సుందరయ్య కాలనీ లోరవీంద్ర ఇండియన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో పోస్టర్ ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జనవిజ్ఞాన వేదిక విశాఖ జిల్లా కమిటీ గౌరవ అధ్యక్షులు డాక్టర్ ఎం రమేష్ కుమార్ హాజరయ్యారు." చిరిగిపోయిన చొక్కా అయినా ధరించు గాని మంచి పుస్తకం కొను" అనే విషయాన్ని సోదాహరణంగా వివరించారు. పుస్తకాలు చదవడం వల్ల ప్రపంచ జ్ఞానం తో పాటు అనేకమంది స్నేహితులు, రచయితలు, సమాజంలోని భిన్న వర్గాల ప్రజలు మనకు చేరువుగా ఉంటారు అన్నారు. కావున అందరూ పుస్తకాలను చదవాలని పిలుపునిచ్చారు. జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు ఎన్ వి కె. పరుశు రాం మాట్లాడుతూ ప్రపంచ పుస్తక దినోత్సవం సందర్భంగా ఈరోజు నుండి ఏప్రిల్ 30 అభ్యుదయ రచయిత (శ్రీరంగం శ్రీనివాసరావు) శ్రీ శ్రీ జయంతి వరకు జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో పుస్తకాలు పిలుస్తున్నాయి అనే నినాదంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు, మేధావులు తదితర పుస్తక ప్రియులందరీ వద్దకు పుస్తకాలను తీసుకెళ్లాలని జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. జనవిజ్ఞాన వేదిక గాజువాక జోన్ కమిటీ కార్యదర్శి శ్రీ ఎం. సింహాచలం గారు మాట్లాడుతూ సామాజిక అంశాలపై జన విజ్ఞాన వేదిక ప్రచురించిన పుస్తకాలను అందరూ చదవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ శ్రీమతి నూకరత్నం, తులసీ రత్నం, కిరణమయి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇ కామర్స్ మోసాలపై పోరాడటానికి అమేజాన్ బహు స్థాయిల విధానం

విశాలాంధ్ర-విశాఖపట్నం: భారతదేశపు మార్కెట్ లో ఆన్లైన్ మార్కెటింగ్ ఎక్కువగా జరుగుతున్న కారణంగా మోసాలు కూడా అదేతరహాలో జరుగుతున్నాయని, వీటిని అరికట్టేందుకు అమెజాన్ ఇండియా ఒక బహుళ స్థాయి నూతన విధానాన్ని రూపొందించినట్టు ఆ సంస్థ ప్రాంతీయ ప్రతినిధి వెల్లడించారు. సామాజిక మాధ్యమంలో మోసపూరితమైన కార్యకలాపాలు, ఇకామర్స్, ఎంటర్ ప్రైజ్, ఫిన్‌టెక్ ప్లాట్ ఫాంలు లలో మోసాలకు అవకాశాలు ఎక్కువ ఉన్నాయని, అదే తరహాలో మోసాలు చోటు చేసుకుంటున్నయని ఇటీవల పిడబ్ల్యుసి ఇండియా గణాంకాలు బట్టి తెలుస్తుందన్నారు. వీటిని అరికట్టేందుకు అమేజాన్ రక్షణ కవచం లా పనిచేస్తుందన్నారు. సురక్షితమైన, నమ్మకమైన షాపింగ్ వాతావరణాన్ని కేటాయించడానికి చొరవ కస్టమర్లకు సురక్షితమైన మరియు నమ్మకమైన షాపింగ్ వాతావరణాన్ని నిర్ధారించడానికి, అమేజాన్ తమ మార్కెట్ ప్రదేశంలో చొరవలను అమలు చేసిందన్నారు.

నగరంలో సేఫ్ డిపాజిట్ లాకర్ సర్వీస్

విశాలాంధ్ర-విశాఖపట్నం: ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాల్లో తొలిసారిగా.. గేటెడ్ కమ్యూనిటీలో అత్యంత సురక్షితమైన సేఫ్ డిపాజిట్ లాకర్ సర్వీసును విశాఖపట్నంలో ఏర్పాటుచేస్తున్నారు. ఈ సందర్భంగా వైశాఖి డెవలపర్స్ మేనేజింగ్ పార్ట్నర్ బి.రామకృష్ణ మాట్లాడుతూ ఎండాడ ప్రాంతంలోని ప్రముఖ రియల్ ఎస్టేట్ డెవలపర్లయిన వైశాఖి డెవలపర్లు సంస్థ దేశంలోనే అత్యంత ప్రతిష్ఠాత్మకమైన ఆరమ్ అనే ప్రైవేటు సేఫ్ డిపాజిట్ లాకర్ కంపెనీ కలిసి పూర్తిగా ఆటోమేటెడ్ అయిన, స్విస్ బ్యాంక్ తరహా లాకర్లను తొలిసారిగా వైశాఖి స్కైపార్క్ కమ్యూనిటీలో ఏర్పాటు చేస్తోందన్నారు . దీంతో ఈ తరహా ప్రీమియం సదుపాయం ఉన్న మొట్టమొదటి కమ్యూనిటీగా వైశాఖి స్కైపార్క్ నిలవనుందన్నారు. ఇక్కడ రోజుకు 24 గంటలూ కమ్యూనిటీ వాసులు తమ లాకర్లను ఉపయోగించుకోవచ్చు అన్నారు. అక్కడ పూర్తి గోప్యత, భద్రత ఉంటాయని, దేశవ్యాప్తంగా అన్ని బ్యాంకులలో కలిపి ఇప్పుడు కేవలం 60 లక్షల బ్యాంకు లాకర్లు మాత్రమే ఉన్నాయని, దీంతో సురక్షితంగా ఉంటూ, అందుబాటులో ఉండే లాకర్లకు డిమాండు పెరుగుతోంది. దీన్ని గుర్తించిన వైశాఖి డెవలపర్లు ఆరమ్ సంస్థ వారి అత్యాధునిక లాకర్ సిస్టంలను నేరుగా కమ్యూనిటీలకు తీసుకురావడం ద్వారా సరికొత్త ప్రమాణాలు నెలకొల్పుతోందన్నారు. స్కైపార్క్ కమ్యూనిటీలో తొలివిడతగా 400 లాకర్లు ఏర్పాటుచేస్తున్నామన్నారు. ఇది వైశాఖి డెవలపర్లు, ఆరమ్ సంస్థల వ్యూహాత్మక భాగస్వామ్యంలో తొలి అడుగు అని చెప్పారు.

బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద జనసేన పార్టీ ఆధ్వర్యంలో కన్నీటి నివాళి

విశాలాంధ్ర బ్యూరో-విశాఖపట్నం: జనసేన అధినేత, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాలు మేరకు ఉగ్ర దాడిలో పర్యాటకులు అశువులు బాసిన వారికై సంతాప దినాలులో భాగం గా విశాఖ నగర జనసేన పార్టీ అధ్యక్షులు, దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ ఆధ్వర్యంలో మౌన నిరసన కార్యక్రమం ఎల్.ఐ.సి బిల్డింగ్ వద్ద గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు, ఎమ్మెల్యే లు, వివిధ నియోజవర్గ ఇన్చార్జిలు, పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ లు, ఉత్తరాంధ్ర జిల్లాల కో ఆర్డినేటర్ లు, జిల్లా నాయకులు, గ్రేటర్ విశాఖ కార్పొరేటర్లు , మాజీ కార్పొరేటర్ లు ,వార్డ్ అధ్యక్షులు, వివిధ విభాగాల అధ్యక్షులు, వీర మహిళలకు, పార్టీ కార్యకర్తలు, జన సైనికులు, పాల్గొనాల్సిందిగా మనవి.

ఉత్తమ పంచాయతీ సర్పంచ్ గా ఉప్పాడ లక్ష్మణరావు కు అవార్డు

విశాలాంధ్ర -ఆనందపురం: పంచాయతీ అభివృద్ధికి తనవంతుగా ఎంతగానో కృషి చేసి సమస్యల పరిష్కారానికి బాధ్యతగా పనిచేసిన మ లక్ష్మణరావుకు ఉత్తమ సర్పంచ్ అవార్డు లభించింది. మండలం లో వెల్లంకి పంచాయతీ సర్పంచ్ ఉప్పాడ లక్ష్మణరావు ఉత్తమ సర్పంచ్ గా జిల్లా కలెక్టర్ హరింధీర ప్రసాద్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు . జాతీయ పంచాయితీ రాజ్ దినోత్సవం సందర్భంగా పంచాయతీల్లో పనులు నిర్వహించి పంచాయతీ అభివృద్ధికి పాటుపడిన సర్పంచులను ముఖ్యంగా ఎంపిక చేశారు విశాఖ జిల్లా నుండి ఇద్దరు సర్పంచులు ఎంపికగా ఎస్ఆర్ పురం నుండి ఒకరు ఆనందపురం మండలం నుండి ఉప్పాడ లక్ష్మణరావు ఎంపికైనట్లు తెలిపారు. ఈ మేరకు మండల ఎంపీపీ మజ్జి శరదా ప్రియాంక జిల్లా పరిషత్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొని లక్ష్మణరావు అవార్డుతో పాటు సన్మానం చేశారు.

చందన సమర్పణకు లక్ష విరాళం

విశాలాంధ్ర-సింహాచలం: ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహ లక్ష్మీ నృసింహ స్వామి వారికి ఈనెల 30వ తేదీన అక్షయ తృతీయ సందర్భంగా గురువారం శ్రీ స్వామివారికి చందన సమర్పణ కొరకు విశాఖపట్నం అడవివరం గ్రామానికి చెందిన కు చెందిన లోగిస వరాహ నరసింహం దంపతులు రూ 1,00,001/- రూపాయలు నగదు ఆలయ స్థానాచార్యులు డా : టిపి రాజగోపాల్ ఆలయ పర్యవేక్షణ అధికారి త్రిమూర్తులు సమక్షంలో విరాళంగా అందజేశారు వీరికి స్వామివారి ప్రత్యేక దర్శనం వేద పండితులచే ఆశీర్వచనం చేయించి ఆలయ పర్యవేక్షణ అధికారి త్రిమూర్తులు స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

ద్రాక్షాయినికి అభినందనలు

విశాలాంధ్ర-ఆనందపురం: మండలంలో పదవ తరగతి ఫలితాల్లో ఆనందపురం మండలం గిడిజాల హైస్కూల్లో చదువు తున్న షిణగం ద్రాక్షాయిని , పదవ తరగతి ఫలితాలు 584 /600మార్కులు సాధించి మండలంలో ప్రథమ స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా మండల వైస్ ఎంపీపీ పాండ్రంగి శ్రీను, విద్యార్థిని ప్రత్యేకంగా అభినందించారు. తండ్రి అప్పలరాజు ప్రైవేట్ కళాశాలలో ప్యూన్ గా చేస్తున్నారు, తల్లి వరలక్ష్మి కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు తల్లిదండ్రుల కృషి వలన ఈ మార్కులు సాధించానని విద్యార్థి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ శినగం అప్పలరాజు, కోరాడ ముసలి నాయుడు, రాంబాబు ,తదితరులు పాల్గొన్నారు.

ఉగ్రవాద దాడి పై నిరసన తెలిపిన జనసేన అధ్యక్షురాలు పరిమి భువనేశ్వరి

విశాలాంధ్ర-తగరపువలస: పహల్గామ్ లో జరిగిన భయంకరమైన ఉగ్రవాద దాడిలో 28 మంది నిరపరాధ ప్రజలు ప్రాణాలు కోల్పోవడం మనసును కలచివేస్తోందని జనసేన అధ్యక్షురాలు పరిమి భువనేశ్వరి తెలిపారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌కు చెందిన చంద్రమౌళి , మధుసూదన్ రావు ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోవడం బాధాకరం అని ఊహించలేని విషాద సమయంలో వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని స్థానిక జన సైనికులతో కొవ్వొత్తుల వెలిగించి నిరసన వ్యక్తం చేశారు.

ఘనంగా భారతి కళా విహార వార్షికోత్సవం అలరించిన చిన్నారుల సంగీతం

విశాలాంధ్ర-ఆనందపురం: చిన్నారుల సృజనాత్మక శక్తిని వెలికితీస్తుందని తల్లిదండ్రులు అందరూ పిల్లలకు సంగీతం నేర్పించాలని ఆర్ఎస్ఎస్ ఆనందపురం ఖండ కార్యవాహ బాలి .రవి పేర్కొన్నారు. విజ్ఞాన విహార లో ఉన్న భారతి కళా విహార వార్షికోత్సవ సందర్భంగా చిన్నారులను ఉద్దేశిస్తూ గుడిలోవ పాఠశాలలో విద్యతోపాటు చిన్నారులకు ఏర్పాటు చేసిన భారతీ కళా విహార సంగీత పాఠశాల ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని కోరారు ఈ సందర్భంగా ఆల్ ఇండియా గ్రేడ్ ఆర్టిస్టు రాధ పిల్లలను సంగీతం నేర్చుకోవాలని వారి పాటలకు అభినందించారు 46 మంది విద్యార్థులు వివిధ కృత్తులు వర్ణనలు దేశభక్తి సామాజిక గీతాలతో అలరించారు. విద్యార్థులు ప్రదర్శన పట్ల వారి తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు పిల్లలకు మక్కువ కలిగించడానికి చదువుతోపాటు సంగీతం పట్ల ఇతర లలిత కళలు నేర్పించడానికి 30 సంవత్సరాల నుంచి ఈ భారతి కళావిహార కృషి చేస్తోందని కమిటీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు, శైక్షనిక ప్రముఖ పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు .

క్వారీ లారీల నిర్వాకం వాహనదారులకు ప్రాణ సంకటం

విశాలాంధ్ర-పద్మనాభం: పద్మనాభ మండలంలోని పలు క్వారీల నుంచి నిత్యం ఇతర ప్రాంతాలకు క్వారీ రాయిని వివిధ రూపాల్లో తరలించడం జరుగుతుంది. కానీ క్వారీ నుంచి రాయిను లారీలకు అధిక లోడ్ వెసినప్పుడు డోర్లు సరిగా వేయకపోవడం వలన అవి ప్రధాన రహదారులు గుండా ప్రయాణించినప్పుడు ,వేగంగా ప్రయాణించడం వలన రోడ్లపై రాళ్లు కుప్పలు కుప్పలుగా పడిపోయి ఇతర వాహనాలు వెనుక నుండి వచ్చినప్పుడు రోడ్డుపై పడిన రాళ్ల కుప్పల పైనుంచి వెళ్లి బండ్లు జారీ పడిపోయి వాహనదారులకు ప్రమాదాలు జరుగుతూ ఉన్నాయి. స్ప్రింగ్ ఫీల్డ్ స్కూల్ రోడ్డు వద్ద రాళ్ల కుప్ప ఉండగా వాహనదారులు జారి పడిపోవడం జరిగినది. అదే ప్రధాన రహదారి గుండా సంబంధిత అధికారులు వెళుతున్నప్పటికీ కూడా కనీసం పట్టించుకోకపోవడం ఆశ్చర్యానికి గురిచేస్తుంది. ఇప్పటికైనా అధికారులు కళ్ళు తెరిచి రోడ్లపై క్వారీ వాహనాలను అదిక లోడుతో వెళ్లే వాహనాలను, చెక్ చేసి వారిపై తగు చర్యలు తీసుకుంటారని వాహనదారులు కోరుకుంటున్నారు.

ఎమ్మెల్యే గణబాబు ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా..

అర్హులకు అతిధుల చేతుల నియామక పత్రాలు..

ముఖ్య అతిథిలుగా పలువురు ప్రముఖులు..

విశాలాంధ్ర-గోపాలపట్నం: గోపాలపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్యే గణబాబు ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళను ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విశాఖ ఎంపీ శ్రీ భరత్, జిల్లా కలెక్టర్ హరేంద్ర ప్రసాద్, శాసనమండలి సభ్యులు వ్యాపార చిరంజీవి రావు మాజీ ఎమ్మెల్యే గండి బాబ్జి పాల్గొన్నారు. ఈ మెగా జాబ్ మేళాలో సుమారుగా 3000 మంది నిరుద్యోగులు పాల్గున్నారు. సుమారుగా 60 కంపెనీలు నారి యొక్క ప్రతినిధులు , హెచ్ ఆర్ లు పాల్గొని ఇంటర్వ్యూలో అర్హతలు సాధించిన నిరుద్యోగులకు అతిథిలు చేతులు మిదిగా నియామక పత్రాలు అందించారు.పదో తరగతి పరీక్షల ఫలితాలు లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అతిధిలు చేతులు మిదిగా సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపీ శ్రీ భరత్ మాట్లాడుతూ మెగా జాబ్ మేళాను నిర్వహించినందుకు ఎమ్మెల్యే గణబాబుని అభినందిస్తూ మెగా జాబ్ మేళాలో కంపెనీల ప్రతినిధులు పాల్గొని వేలాదిగా నిరుద్యోగులలో అర్హతలు సాధించిన నిరుద్యోగులకు నియామక పత్రాలు అందించడం ప్రోత్సహాకారంగా ఉంటుంది అని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మెగా జాబ్ మేళా ను స్కిల్ దేవలప్మెంట్ కార్పొరేషన్ చక్కగా నిర్వహించి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కనిపిస్తునందుకు అభినందనియమని తెలుపుతూ నిరుద్యోగులకు అవకాశం కల్పించిన కంపెనీలను అభినందనలు తెలుపుతూ అర్హతలు సాధించిన నిరుద్యోగులకు శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే గణబాబు మాట్లాడుతూ నేను ఈ స్కూల్ లొనే చదువు కున్నానని , స్కూల్ అభివృద్ధి లో భాగంగా స్కూల్ మైదానం ,ఇండోర్ స్టేడియం ఏర్పాటుచేసుకొని క్రీడలకు ఎంతో ఉపయోగకరంగా వున్నదని తెలిపారు. పదో తరగతి తో పాటు బాలికల జూనియర్ కళాశాల ఏర్పాటుచేసుకోవడం, ఈ యదాది ఇంటర్ ఫలితాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థు లను సత్కరించు కోవడం చాలా సంతోష దాయకం అని తెలిపారు. నేడు మెగా జాబ్ మేళా మన ప్రాంతంలో ఏర్పాటు చేసికోవడం జరిగిందని సుమారు 60 కంపెనీల ప్రతినిధులు పాల్గొని సుమారుగా 3000 మంది నిరుద్యోగులను ఇంటర్వ్యూలు చేసి అర్హతలు సాధించిన 1000 పైగా నిరుద్యోగులకు కంపెనీ ల నియమక పత్రాలు అందించడం జరిగిందనీ,

నిరుద్యోగులకు ఉద్యోగాలను కల్పించిన కంపెనీలకు కృతజ్ఞతలు తెలుపుతూ , ఉద్యోగం సాధించిన నిరుద్యోగులకు శుభాకాంక్షలు తెలిపారు.మెగా జాబ్ మేళా కి సహకరించిన స్కిల్ దేవలప్మెంట్ కార్పొరేషన్ వారికి జీవీఎంసీ సిబ్బంది కి , హాస్పిటల్ సిబ్బందికి , కూటమి నాయకులను , కార్యకర్తలకు , స్కూల్ సిబ్బందికి , స్కూల్ పూర్వ విద్యార్థులకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ , టీడీపీ యువనేత మౌర్య సింహ టీడీపీ కార్పొరేటర్లు బొమ్మిడీ రమణ , దాడి వెంకట రమేష్ , శరగడం రాజశేఖర్ , మరియు టీడీపీ ,జనసేన , బీజేపీనాయకులు ,కార్యకర్తలు , మహిళ నాయకులు , స్కూల్ పూర్వ విద్యార్థులు , జీవీఎంసీ సిబ్బంది , హాస్పిటల్ సిబ్బంది , అధిక సంఖ్యలో నిరుద్యోగులు పాల్గొన్నారు. ..

ఉగ్ర ఘాతుకానికి వ్యతిరేకంగా ఎన్డీఏ భారీ ర్యాలీ

విశాలాంధ్ర-పెందుర్తి : జమ్మూ కాశ్మీర్లోని పహల్గాంలో పర్యాటకులపై జరిగిన ఉగ్ర ఘాతుకాన్ని నిరసిస్తూ వేలాదిమంది ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు గురువారం సాయంత్రం భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు. జీవీఎంసీ 95 వార్డులోని జనసేన పార్టీ కార్యాలయం వద్ద మౌన దీక్ష చేపట్టి భారతమాత జై, ఉగ్రవాదం నశించాలి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అక్కడినుండి జీవీఎంసీ 97వ వార్డు చిన్న మునిడి వాడ జంక్షన్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. కాగడాలు, కొవ్వొత్తులు చేపట్టి ఉగ్రవాదాన్ని తుదిమట్టించాలని పాకిస్తాన్ కి బుద్ధి చెప్పాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. చిన్న మునిడివాడ జంక్షన్ లో మానవహారం నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా టిడిపి జనసేన బిజెపి నాయకులు మాట్లాడుతూ ప్రశాంతమైన భారతావనిలో చిచ్చుపెట్టేందుకు పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు కుట్రలు పన్నుతున్నారని, వారిని తుద ముట్టించేందుకు సమయం ఆసన్నమైందని పేర్కొన్నారు. ఉగ్ర మూకల చేతుల్లో 28 మంది పర్యాటకులు అసువులు బాయడం, వందలాదిమంది గాయపడటం అత్యంత కిరాతకమని ఇక ఎట్టి పరిస్థితుల్లోనూ ఉగ్రవాదం అంతు చూడాల్సిందేనని స్పష్టం చేశారు. ఉగ్రవాదాన్ని తుద ముట్టించేందుకు ఎన్డీఏ ప్రభుత్వం ధృడ నిశ్చయంతో పనిచేస్తుందని వెల్లడించారు. కార్యక్రమంలో ఎన్డీఏ నాయకులు గొర్లె రాము నాయుడు, మంద సుధా పిన్నింటి పార్వతి సేనాపతి సోమశేఖర్ కరకదేముడు కంచిపాటి మధు గొర్లె అప్పారావు ఆర్ఎస్ నాయుడు, అయితి సింహాచలం, దాడి భోగ లింగస్వామి గళ్ళ శ్రీనివాసరావు దాట్ల మధు గొల్లవిల్లి శ్రీనివాసరావు సహా కుమారు 3000 మంది ఎన్డీఏ నాయకులు కార్యకర్తలు పాల్గొని నిరసన చేపట్టారు.

ప్రజా దర్బార్ వినతులకు 45 రోజుల్లో పరిష్కరించాలి

వీఎంఆర్డీఏ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్

విశాలాంధ్ర-విశాఖ: వీఎంఆర్డీఏ ప్రజా దర్బార్ కి వచ్చిన వినతులకు సత్వరమే పరిష్కారం చూపాలని చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ ఆదేశించారు. ప్రజా దర్బార్ కి వచ్చిన వినతులపై గురువారం విభాగాధిపతులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత ప్రజా సమస్యల పరిష్కారమన్నారు. తాను బాధ్యతలు చేపట్టిన నాటి నుండి ఇప్పటి వరకు వచ్చిన వినతుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. న్యాయపరమైన చిక్కులు ఉన్నవాటిని మినహాయించి మిగిలిన వాటిని పరిష్కరించాలని సూచించారు. విభాగాల వారీగా వచ్చిన వినతుల వివరాలు తెలుసుకున్నారు. ప్రజా దర్బార్ లో వచ్చిన అర్జీకి 45 రోజుల్లో పూర్తి స్థాయిలో సమాధానం ఇవ్వాలని చెప్పారు. బాధితులకు నమ్మకం పెంచేలా వీఎంఆర్డీఏ ఉద్యోగులు పని చేయాలని సూచించారు. ప్రధానంగా భూ సంబంధిత వినతుల విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. న్యాయపరమైన అంశాలు ఉంటే బాధితులకు ఆ విషయాన్ని స్పష్టంగా తెలియజేయాలని సూచించారు. ఈ సమావేశంలో జాయింట్ కమీషనర్ రమేష్, కార్యదర్శి మురళీకృష్ణ, డి ఎఫ్ ఓ సుజాత శివాని, ఎస్టేట్ అధికారి దయానిధి, ఎల్ ఏ ఓ వేణుగోపాల్, పరిపాలనాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్.ఎస్.సి ఫలితాల్లో సత్తా చాటిన పెందుర్తి భాష్యం విద్యార్థులు

విశాలాంధ్ర-పెందుర్తి: ఎస్.ఎస్.సి 2025 ఫలితాలలో భాష్యం పెందుర్తి బ్రాంచ్ విద్యార్థుల మార్కులు సునామీ సృష్టించారు. సబ్బేన సాయి దరహాస్ 591 మార్కులు సాధించి టాపర్ గా నిలిచాడు. 550 కు పైగా మార్కులు సాధించిన విద్యార్థులు 32 మంది . 500కు పైగా మార్కులు సాధించిన విద్యార్థులు 64 మంది, మాథ్స్ నందు 100 /100 మార్కులు సాధించిన విద్యార్థులు 19 మంది 90 పైగా మార్కులు సాధించిన విద్యార్థులు 53 సైన్స్ నందు 100/100 సాధించిన విద్యార్థులు 06, 90కి పైగా మార్కులు సాధించిన విద్యార్థులు 54 మంది ఉన్నారని ప్రిన్సిపల్ తెలియజేశారు. ఇంతటి ఘనవిజయాన్ని సాధించిన విద్యార్థులను భాష్యం విద్యాసంస్థల చైర్మన్ శ్రీ భాష్యం రామకృష్ణ ప్రత్యేకంగా అభినందించారు. ఈ ఘన విజయానికి కారకులైన అధ్యాపక అధ్యాపకేతర సిబ్బందికి సహకరించిన తల్లిదండ్రులకు చైర్మన్ భాష్యం రామకృష్ణ, విశాఖ భాష్యం విద్యాసంస్థల సీఈవో ఎం సత్యం. జోనల్ ఇంచార్జ్ కే వెంకట్ అభినందనలు తెలియజేశారు.

గడ్డి ముందు త్రాగి యువకుడు మృతి

విశాలాంధ్ర-ఆనందపురం: మండలంలో గడ్డి మందు త్రాగి యువకుడు మృతి చెందిన ఘటన మండలంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే ఆనందపురం మండలం, ఆనందపురం పంచాయతీ దండువారి కల్లాలు దొంతల. సుధీర్(29) బుధవారం సాయంత్రం గడ్డి మందు తాగినట్లు చెప్పడంతో స్థానిక ఎన్నారై హాస్పిటల్కు తీసుకెళ్లగా పరిస్థితి విషమించడంతో వైజాగ్ హాస్పటల్ కు తరలించారు. గురువారం ఉదయం మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. సుధీర్‌కు ఒక సోదరుడు, సోదరి ఉన్నారు. మృతుడు తల్లి చనిపోవడంతో కొంతకాలంగా మనస్థాపానికి గ్నురయ్యాడని అలాగే పచ్చకామెర్లు రావడం తో తీవ్రమైన మనస్థాపానికి గురయ్యాడని తెలిపారు. తండ్రి అప్పలనాయుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సబ్ ఇన్స్పెక్టర్ పండిరి. శివ, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.